## కథ

ఊరి మధ్యలో 'టీ'కొట్టు.. ఉదయాన్నే వచ్చి 'టీ'లు తాగి కబుర్లు చెప్పుకున్న ఊరి జనం పొలాలకు పోగా, పిట్టలు ఎగిరిన ఒంటరి చెట్టులా వుంది. టీ పాకలో మట్టి అరుగు మీద మట్టి ముద్దలా కూర్చుంది ముసల్ది. నేతకు నోచుకోని టీకొట్టు ముసల్దాని చింపిరి బుర్రలా వుంది. ముడుతలు దేరిన ఆమె శరీరం జీవితంలో ఎన్నో అనుభవాల ఆటుపోటులకు నిదర్శనంగా ఉంది. చెక్క బల్ల మీద నాలుగైదు గ్లాసులు, పంచదార డబ్బా, టీ పొడి, పాల తపేలా వగైరా ఉన్నాయి.

# కొత్త చిగురు

## చింతా అప్పలనాయుడు

గాలికి ఎగురుతున్న పొయ్యి బుగ్గి..పొయ్యి ఆరిపోయిందని కూర్చున్న ముసల్దాని ఆలోచనల్లా.. చల్లగాలితో పాటే ఉదయం నుంచి చినుకులు సిల్కుదారాల్లా జారుతూనే ఉన్నాయి.

''అమ్మే, ఉడుకు టీయ్యొకటి ఇయ్యమ్మీ'' చినుకుల్లో తడిసి రొప్పుతూ టీకొట్టులో దూరాడు బంటి ముసిలోడు. బంటి తాత పిలుపుతో ఉలిక్కిపడి తేరుకుంది ముసిల్ది.

''నువ్వెల్లలేదేట్రా ఆకుదీతకి'' ముసిలోణ్ణి అడుగుతూనే, పొయ్యిలో కట్టెలు పెట్టి కాసింత కిరోసిన్ పోసి అగ్గిపుల్ల తీసి అంటించింది. గుప్పున లేచింది మంట.

''నేనేటి ఎల్తాను.. కాలూ సేతులూ ఒంచెత్తన్నాయి ఈ సలికి!! అని బదులిచ్చి, ''బావు నుంచి ఉత్తరమొచ్చిందేటి?'' అని అడిగేడు. ముసల్దాన్ని మళ్ళీ ఆలోచనలు ముసురుకున్నాయి. వలసపోయిన కొడుకు,కోడలు, మనవడు ఒక్కసారి కళ్ళ ముందు కదలాడారు.

''ఎలాగున్నాడో కొడుకు ఎన్ని పర్రాకులు పడుతున్నాడో.. ఆడికి పుట్టిన బుద్ధి కాదు. కోడలే..! నా మీద గిట్టక ఊరు దాటించింది. దాని కంటికి నేను పెద్ద పులినైపోనాను. నోరు లేని కొడుకు ఎదురు సెప్పలేకపోనాడు. మనవడు కళ్ళళ్ళ ఏలగట్టినట్టే ఉన్నాడు. ఎలిపోయిన్నాడు నా గుండారి పట్టుకుని నన్నూ ఎలిపోదాము రా అని ఒకటే ఏడుపు. పోని ఊరొగ్గేసి బతకడానికెళ్తే అక్కడా దినం తీరింది గాదు. వొల్లు దాసుకోకుంటా నాలుగు రోజుల పని ఒక రోజులో చేసేస్తంద్రని దుక్కబడిపోయి అక్కడోళ్ళు మనోళ్ల పాకలు అంటించేసినారు. వొంటి మీదగుడ్డ ముక్క తప్ప మరేటి మిగల్లేదు. రాత.. ఏటి సేస్తాం.రా '' పొయ్యిలో ఎగిసిపడుతున్న మంటల్లానే ముసిల్దాని జ్ఞాపకాలు.


''అవునే, బాగా ఇచ్చినావే టీ'' ముసిలోడు గుర్తు చేసే జ్ఞాపకాల నుంచి తేరుకుని బంటి ముసిలోడికి టీ ఇచ్చింది. ముసిలోడు టీ చప్పరించి కొంత తెప్పరిల్లాడు. పొయ్యిలో మంట కాలడం చూసి ఎవరెవరో టీ కోసం వస్తూనే ఉన్నారు. ముసిలోడు చెవిలో పొగాకు చుట్ట తీసి, పొయ్యిలో కాలుతున్న కట్టెపుల్లతో అంటించి గుప్పుగుప్పున పొగ విడిచిపెడుతూ..ముసిల్దాని వంక జాలిగా చూసి నిట్టూరుస్తూ అన్నాడు.

''ఇది నాకంటి ముందర పెరిగిన గుంట. గాడు పులొచ్చిన ఏడాది పుట్టింది. దీని తోటోళ్లందరూ టిక్కటీ తీసేశారు. ఇదుండి పోయింది,ఈ తట్ట మొయ్యడానికి. పెనిమిటి పిల్లలు లేని బతుకు ఏమి బతుకు. దీనికి పెళ్ళేటి? పిల్లలేటి? అంతలోనే ముండమోసుడేటి? పిల్లల పెళ్ళిళ్ళు..కొడుకు, కోడలు, మనవడు, సంసారం బరువు గంప మొయ్యడంతో ముసిల్దయి ఇదిగో ఇలాగైపోయింది. లేకపోతే.. ఇది ఎవలు కంట ముదరదాయి. భగవంతుడా దీని బతుకు నాటకంలో సెంద్రమతి తద్దాకారమ్మై పోయింది. మొగుడు నాడు సుఖం లేదు, కొడుకు నాడు సుఖం లేదు. ముసిలోడు కథలా చెప్పుకుపోతుంటే...

ముసల్దాన్ని మళ్ళీ జ్ఞాపకాలు లాక్కుపోతున్నాయి. చనిపోయిన పెనిమిటి కళ్ళ ముందు కదలాడినట్టయింది. ''దేవీ.. మన కష్టములు ఎట్లున్నను, పుణ్యక్షేత్రంబైన వారణాసిని దర్శించితిమి. చూడు.. ఈ వారణాసి భక్త యోగపదన్యాసి.. వారణాసి..! ''

పెనిమిటి ఎప్పుడు ఇంటికి వచ్చినా ముందుగా డైలాగో, పద్యమో వినిపించేది. ఆ

## సాధారణ ప్రచురణ (రూ. 1,000)కు ఎంపికయిన కథ



తరువాత మనిషి కనిపించేవాడు.

'ఇంటికొచ్చినప్పుడల్లా కళాకారుల్ని ఎంటేసు కొనే వచ్చాడు. వాళ్ళకి తిండి పెట్టమనేవాడు. బాగా పట్టుకుంది నాటకాల పిచ్చి. దేశంలో ఏ మూలలో నాటకముందని తెలిసినా, నాటకానికి రమ్మని పిలవడమే తడవు ఎంత దూరమ్మైనా పారి పోయేవాడు. అప్పులు తేవడమే తెలిసేదీ గాని, తిరిగి తీర్చడమే తెలిసేది గాదు. అవి వడ్డీలకీ వడ్డీ గుర్రాలై అసలుకు మించి పోయాయి. తొలుత నాటకాలు బాగా ఆడేవాడు. డబ్బులైతే వచ్చేవి. ఏల? రాత్రి పగలు ఇల్లు పట్టు పట్టేవోడు కాదు. చెడు తిరుగుళ్లు తిరిగి తాగుడుకు బానిసయ్యాడు. కిన్నెరి కాయి లాటి గొంతు పాడుచేసుకున్నాడు. జబ్బు కొని తెచ్చుకున్నాడు. రాత్రి పగలు దగ్గు. ఊపిరి సలపనిచ్చేది కాదు. టి.బి. జబ్బని తేలి పోయింది. ఎక్కడెక్కడికో తిప్పాను. లాభం లేకపో యింది. రక్తం బిల్లలు బిల్లలు పడిపోయేది. మమ్మల్ని బతకనిచ్చినాడు కాదు. అతగాడు బతికి నాడు కాదు. తన దారి తాను సూసుకున్నాడు. ఇదిగో నాకీ ముళ్ళ కిరీటం తగిలించాడు. టీ కొట్టు పెట్టుకుని బతకమన్నాడు. ఈ టీ కొట్టు మీదే ఇంత కండల్ని అంత కొండల్ని చేసినాను. ఎకరా భూమి అప్పు కింద అమిరిపోయింది. కాసీ పూసీ ఇదిగో ఇలాగై పోయాను''

పెనిమిటి జ్ఞాపకాల్లో ముసల్ది ఉక్కిరిబిక్కిరవు తుంటే..


''ముసిలే, ఎలాగ సేత్తావో మరి టీ జిగు మనాల'' నాయుడోరి కాశి నాయుడు వచ్చి టీ అడిగేసరికి ముసల్దానికి జ్ఞాపకాలు తెగిపోయాయి.


''అవున్రా బావు.. కాశి నాయుడు ఖాతా మోసి పోయింది. తెలిసినోడివి నువ్వా ఇలా చేస్తే ఎలాగ'

''మడి మీద మదుప్పెట్టింది సెప్పలేము గానీ, మనిషి మీద ఉన్నది ఎటుబోతాదే. ఒక్కసారే అందుకుందువులే కట్ట'' అన్నాడు కాశి నాయుడు.

కాశి నాయుణ్ణి అడగడమే తప్పనుకుంది ముసల్ది మనసులో.

కాశి నాయుడు ఆ వూరి పెద్ద మనుషుల్లో ఒకడు. దానికి తోడు మాటకారి. కాశినాయుడికి కుటుంబ బలముంది. చివరికి ఆయన మాటే నెగ్గు తుంది. వాడంటే గిట్టని వాళ్లూ లేకపోలేదు. కాశి నా యుడు ఖాళీగా కనబడిన బంటి ముసిలోణ్ణి కదిపాడు.





## 'కుచేలుడు' ఖరీదు 64 కోట్లు

కవితాలయ, సెవెన్ ఆర్ట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న 'కుచేలుడు' చిత్రం రామోజీ ఫిల్మ్ సిటీలో శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది. రజనీ నటిస్తోన్న మరో చిత్రం 'రోబో' కంటే ముందుగా కుచేలుడు చిత్రాన్ని విడుదల చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఓ మలయాళీ సినిమా ఆధారంగా నిర్మిస్తోన్న ఈ చిత్రంలో రజనీతో పాటు మీనా, నయనతార నటిస్తున్నారు. వీరితో పాటు టాలీవుడ్, కోలీవుడ్‌లో చెప్పుకోదగిన ప్రముఖ నటులు కూడా ఈ చిత్రంలో ఉన్నారు. దీంతో ఈ సినిమా పంపిణీ హక్కులు కొనుగోలు చేసేందుకు సినిమా రంగంలో చెప్పుకోదగిన ప్రముఖ సంస్థలన్నీ పోటీ పడ్డాయి. అయితే ఆ అదృష్టాన్ని పిరమిడ్ సాయిమిరా సంస్థ చేజిక్కించుకుంది. అక్షరాల 64 కోట్ల రూపాయలు చెల్లించి తెలుగు, తమిళ పంపిణీ హక్కులు చేజిక్కించుకున్న పిరమిడ్ సాయిమిరా అంతకంతా వసూళ్లను రాబట్టు కోగలనని ఆశిస్తోంది.

''తాతా.. సినిమా యాక్టరు చిరంజీవి రాజకీయాల్లోకి వత్తాండు. ఇక సూడు ఎగబడి గుద్దుతారు ఓట్లు. చిరంజీవి అంటే ఎవరనుకున్నావు? మనోడే! దెబ్బకు ముఖ్యమంత్రి అయిపోవడం ఖాయం'' ముసిలోడు కాశి నాయుడి మాటలు వింటున్నాడే గాని అతడి ముఖంలో ఏ భావమూ లేనట్టే ఉంది.

''ముఖ్యమంత్రి అయిపోవడమంటే..ముఖానికి రంగులు పూసుకుని సినిమాలో హీరోయిన్ వెనకాల కుప్పిగంతులేసినంత సులువు కాదు'' అప్పుడే అక్కడికి టీ కోసం వచ్చిన ఎలమల సత్యారావు అందుకున్నాడు. కాశి నాయుడు గత ఎం.పి.టి.సి ఎన్నికల్లో సత్యారావుకి ప్రత్యర్థి.

ఎలమల సత్యారావుకి, నాయుడోరి కాసినాయుడికి రానురాను వాదన పెరిగిపోయింది. టీ పాక జనంతో నిండిపోయింది.

''ఊరుకోండిరా నాయినా! ఎవరు ముఖ్యమంత్రైనా మన బతుకులు ఇంతేరా.. గోసికి జబర, గుండారికి కురస. మధ్య మనకెందుకురా తగువులు'' మనసులో ఉన్నది చెప్పాడు బంటి ముసిలోడు.

కాశి నాయుడు ఎంత మాత్రం ఒప్పుకోలేదు. చిరంజీవి పార్టీ పెట్టడమే కాదు, ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమని అంటున్నాడు. ఎట్టి పరిస్థితిలోనూ చిరంజీవి రాజకీయాల్లోకి రాడు, వచ్చినా ముఖ్యమంత్రి కాలేడని సత్యారావు వాదిస్తున్నాడు. ఇద్దరూ పందెం కాయడానికి సిద్ధపడుతున్నారు. అక్కడ చేరుకున్న జనం కొందరు కాశినాయుడి వైపు మాట్లాడితే, మరికొందరు ఎలమల సత్యారావుకు మద్దతుగా మాట్లాడుతున్నారు. వాదోపవాదాల మధ్య టీకొట్టు రణరంగంగా మారిపోతుండడం చూసి,

''అవున్నా, టీ తాగడానికొచ్చినారా..టీ తాగేసీ మర్యాదగా వెళ్ళాల. ఇదేటి అసెంబ్లీ హాలు అనుకున్నారా! కుర్చీలు, బెంచీలు విరిచేయడానికి. ఎల్లండి.. ఎల్లండి.. ముసల్దాని బేరం పోద్ది'' ఓ పెద్దాయన వచ్చి చీవాట్లు పెట్టాడు. జనం పలచబడ్డారు. ముసల్దానికి ఇదేమీ పట్టినట్లు లేదు.

అప్పు బాధ ముసిల్దాని మనసులో పుండులా సలపరం పెడుతూనే వుంది. ఎప్పుడు వారపు వడ్డీ వాళ్ళు వచ్చి ఇంటి మీద పడతారోనని ఏ మోటార్ సైకిల్ శబ్దం వినిపించినా ముసల్దాని గుండె దడదడదడా కొట్టుకుంటూనే ఉంది. ముసిల్ది అనుమానించినట్లే డడ్..డడ్..డడ్ మని హీరోహోండా వచ్చి టీ పాక ముందు ఆగింది.

బండి మీదే వున్నాడు ఫైనాన్సర్ ఆదిరెడ్డి. అతడి వెనగ్గా బండి దిగేడు అసిస్టెంట్ అప్పచ్చి. ''ఏం ముసిల్దానా, ఇదేనా మర్యాద. డబ్బులు కట్టమంటే ఇవ్వాళ రేపని అప్పచ్చిని తిప్పుతున్నావట. అందుకే నేనే నేరుగా వచ్చినా'' ఆదిరెడ్డి కారాలు, మిరియాలు నూరుతున్నాడు. ముసల్ది దీనంగా చూస్తూ, చేతులు నలుపుతూ నోట మాట రాక నిలబడిపోయింది.

''మర్యాదగా అడిగితే డబ్బులు ఇచ్చేటట్టు లేవు. నీ దగ్గిర డబ్బు లేకుంటే, ఏదైనా హామీ చూపెట్టు''

''నీ దగ్గిర ఏమియునూ లేదా?''

''నా దగ్గర ఏముంది నాయినా!''

''బాల సూర్య ప్రభాకలితంబై వెలుగొందుచున్న యదీ..మాంగల్యంబు కాబోలు..దానిని ఏ వెలకైనన్..తెగనమ్మి''

ఆదిరెడ్డి మాటలు..

గ్రామ దేవత పండుగలో ప్రదర్శించిన హరిశ్చంద్ర నాటకం కాటి సీనులో భర్త పాడిన పద్యం గుర్తొచ్చింది ముసిల్దానికి.

''అవునే ముసిలి.. ఆదిరెడ్డి గారు నీకు డబ్బులిచ్చినారా, సిల్లు పెంకులిచ్చానారా'' నాయుడోరి కాశి నాయుడు కలుగచేసుకున్నాడు పెద్దరికం వెలగబెడుతూ..

''అవునే ముసిలి, నీ దగ్గర ఏటి లేదా?'' మళ్లీ మొదటికొచ్చాడు అప్పచ్చి.

''నీకు తెలీంది నా దగ్గరేటుంది నాయినా'' ముసలిది దీనంగా బదులిచ్చింది. కాటి సీనులో వీరబాహునితో విన్నవించుకున్న చంద్రమతిలా.

''అబద్దాలాడకే, అదేటి సాల్లోన ఆవు'' చూపిస్తూ అన్నాడు అసిస్టెంటు అప్పచ్చి.

గతుక్కుమంది ముసల్ది.

''నాయిన్నాయిన! ఆ మాట అనకండి. అదే నాకు ఆధారం. అది నా కన్నోరు అర్థం కింద ఇచ్చిన ఆవు సంతతి. అందరూ నాకు దూరమై పోతే, ఇదొక్కటే దారి. ఆ పని మాత్రం సెయ్యకండి. మీకు చేతులెత్తి మొక్కుతాను'' రెండు చేతులు జోడించింది ముసల్ది. బతిమాలుతూనేవుంది. ఆదిరెడ్డి సైగ చేశాడు.

అప్పచ్చి సాల్లోని ఆవుని విప్పి, కన్నెతో లాక్కొస్తుంటే, ముసల్ది అడ్డం పడి బతిమిలాడుతోంది.

పరిస్థితి మించిపోతుందని, ఇదే సరైన అదును నుకుని మరి కొన్నాళ్ళు ఖాతా ఎగ్గొట్టవచ్చుననీ, కాశి నాయుడు కలుగచేసుకుని..

''రెడ్డి గారు ఆగండి, నేనెందుకు సెప్తున్నానో ఆలోచించండి. ముసిల్దాన్ని సూత్తే కనికరం కలుగుతుంది. వారం రోజులు గడువివ్వు, వారంలోగా కట్టకపోతే అప్పుడు మేమే అప్పచెప్పుతాము. ఆవుని'' ఆదిరెడ్డి భరోసా ఇచ్చినట్టు, ముసిల్దాన్ని ఆదుకున్నట్టు లుంగీ ఎగ్గడుతూ అన్నాడు.

''ఎవరికి తెలీదు ఈ దొంగ రాజకీయం. గోడ మీద పిల్లి వాటము అంటే ఇదే'' గొణుక్కుంటూ వెళ్ళిపోయాడు ఎలమల సత్యారావు. జరిగిన అవమానం తట్టుకోలేక, గోడకి చేరబడిపోయింది ముసల్ది నిస్సత్తువుగా.

''నీ మొఖం చూసి ఊరుకున్నాను. మళ్ళీ వారం వస్తాను, మీదే పూచీ'' అంటూ ఆదిరెడ్డి బైక్ స్టార్ట్ చేశాడు.

* * *

''వారం రోజుల నుంచి ఎంతని బతిమాలతాను. అందవలసిన బాకీలు ఒకటీ అందలేదు. ఏటి సెయ్యనురా దేవుడా! ఈ రోజుతో గడువు పూర్తవుతుంది. వారపు వడ్డీ గండలు పారొత్తారు, యమదూతల్లాగా. అప్పు సెయ్యడమే తప్పయిపోయింది. మనసు తట్టుకోలేక పోనాను. కొడుకు, కోడలు వలసెల్లి పోతారని ఒట్టి సేతుల్తోటి ఎలాగ పంపుతానని వొడిసినాను. మూలిగే నక్క మీద తాటిపండు పడినట్టయింది. ఆ మాలపేటే గదా నాకు పెద్ద బేరము. అందరూ కూడబలుక్కుని మద్రాసెల్లిపోనారు. ఏటి సెయ్యడమూ, ఎందుల బడిపోవడమూ'' ముసిల్ది గొణుక్కుంటూనే ఉంది.

''అవునే ముసలి! తల నొస్తుందని టీ నీళ్లకొస్తే.. వచ్చినోళ్ళ బుర్ర తినేస్తే ఎలా చెప్పు'' టీ కోసం వచ్చిన ఆసామి విసుక్కున్నాడు.

''మీ తోటి కాకపోతే, మరెవుల్తోటి సెప్పుకుంటాను రా! నా కష్టము, సుఖము'' అంటూ టీ కలిపి అందించింది.

''బావో... నేనేదో ఈ దుకాణం మీద బతుకుతున్నానా? ఇది గిలగ బతకడమా అని.. ఆ కాశి నాయుడికి ఆ పని తగునా?''

''ముసిలే! నేనున్నాను నీకేల బెంగలేదన్నాడా, నాకెదురుగా. ఆ అప్పల రాజు చేత టీ కొట్టు పెట్టించేసినాడు. ఎలాగ బతుకుతానన్నా దారి లేదు''

దిగులుగా చెప్పుకుపోతుంది ముసిల్ది. ''ముసిలే, ఎవరి కోసం బతుకు మానెత్తారు సెప్పీ, ఎవరి బాధ వారిది'' వచ్చిన ఆసామి టీ తాగి వెళ్ళిపోయాడు.

ఎదురుగా కొత్త టీ కొట్టు హడావిడి. ''ఆకలేస్తే అన్నంపెడతా, అలిసొస్తే ఆయిల్ పెడతా, మూడొస్తే ముద్దులు పెడతా.. చిన్నోడా'' టేపు రికార్డర్ నుంచి పాటల హోరు.

ఎదురుగా ముస్తాబవుతున్న కొత్త టీకొట్టును చూసింది ముసిల్ది. తన పాకను చూసుకుంది. ఇల్లు చూపులకు బయల్దేరిన నాయురాలమ్మ ముందు గెంజి కోసం గిన్నె పట్టుకుని, గుమ్మం ముందు నిలబడ్డ పాలేరు పెళ్ళాంలా కనిపించింది.

''ఆ హోటలు చూసి, ఈ పాక దగ్గరికి ఎవరొత్తారు, నా బతుకుల బుగ్గిపోసినావు కదరా గండకనా.. ఇక నుంచి నేనేలాగా బతకాలో?'' అనుకుంటూ పాకలో అరుగు మీద చతికిలబడిపోయింది.

చేరుకుంటున్న జనంతో, పాటల హోరుతో కలిసి గోలగోలగా ఉందక్కడ. కొత్త టీ కొట్టు ప్రారంభోత్సవానికి ముస్తాబయి వచ్చాడు ఆదిరెడ్డి, అసిస్టెంట్ అప్పచ్చి. అప్పుడే బండి మీదొచ్చి టీ కొట్టు ముందు ఆగారు. ముసల్దానిగుండెలు గుభేల్మన్నాయి.

''గురూ, ఈ ముసిల్ది డబ్బులు కట్టడమూ! అసిరమ్మ పిల్లలు కాయడమూ ఒకటే! నేను సెప్పలేదా! అప్పు ఇవ్వొద్దని. ఆ ఎంపిటిసి మాట కాదనలేక ఇచ్చేసినావు గానీ అటు సూడు, ఆ అప్పలరాజుకిచ్చినామంటే, ఎలాగా ఎలిగిపోతుందో సిటిలో కాంటీను లాగా'' కొత్త టీ కొట్టు వైపే చూస్తూ ముసిముసిగా నవ్వుకున్నారు ఆదిరెడ్డి, అప్పచ్చి. ముసిల్దాని వైపు చూశారు. ఆదిరెడ్డి సైగచేశాడు.

కొత్త టీ కొట్లో మాట్లాడుతూ, దర్జా వెలగబెడుతున్న కాశినాయుణ్ణి తీసుకొచ్చాడు అప్పచ్చి.

కాశి నాయుడు సిలకట్టు సవరించుకుంటూ, సిగరెట్ కాల్చుకుంటూ పాత టీ కొట్టు ముందుకొచ్చాడు. సాల్లో ఆవుని అప్పచ్చి వీధిలోకి లాక్కొచ్చాడు.

''అవునే ముసలి! ఆవును తోలుకుపోతామంటున్నారు. నన్నడుగుతున్నారు. ఏటి సెబుతావు'' సిగరెట్ పొగ వదులుతూ అన్నాడు కాశినాయుడు. ఎప్పుడొచ్చాడో గాని బంటి ముసిలోడు ఉండలేకపోయాడు.

''ఔనా బావా, కాశినాయుడు నువ్వేమన్నా అనుకో! గాని దానికివ్వవలసినోల్ని గూడా అడగొచ్చు కదా. అంతెందుకు నీ ఖాతా డబ్బులైనా ఇచ్చినావా? అందరూ నీలాగ సెయ్యబట్టే ఇలా అయింది'' ఉక్రోషంగా అన్నాడు.

''ఇచ్చానో లేదో నీకేటి తెలుసురా ముసిలోడ! నీ లాగ మేము పుటుక్కున తెంపీలేమురా. మా సమస్యలు మాకుంటాయి. గడువివ్వలేదంటే సెప్పు. ఆవుని మాత్రం ఇది మేపగలదేటీ? దానికి కుడితెట్ట గల్దేటి? గడ్డి కోసి గల్దేటి? మేపుకి తోలీగల్దేటి?''

ఆదిరెడ్డికి మద్దతుగా అన్నాడు కాశి నాయుడు. అప్పచ్చి ఆవుని లాక్కుపోతున్నాడు. ఆవుకి ముసల్ది అడ్డుపడుతూనే వుంది. ముసల్దాన్ని పక్కకు నెట్టి అప్పచ్చి ఆవుని తోలుకుపోతున్నాడు. ముసల్ది తల బాదుకుంటూ ఏడుస్తోంది.

''ఎలిపోతున్నావమ్మా! గోవు మాలచ్మి! ఈరోజు తోటి నీకు నాకు రుణం తీరిపోయింది. నీ రక్తం పిండుకుని తాగినందుకు, చివరిసారిగా కుడితి నీళ్లైనా పెట్టలేకపోయాను. పాపిష్టిదాన్ని'' తన శరీరంలో అవయవాన్ని దేన్నో కోసుకుపోతున్నట్టు ఏడుస్తోంది ముసల్ది.

బంటి ముసిలోడితో సహా జనమంతా చూస్తునే వున్నారు. ఎదురు చెప్పలేని నిస్సహాయత వాళ్ళ ముఖాల్లో చోటు చేసుకుంది. టీ.వీ. సీరియల్ చూస్తున్న ప్రేక్షకుల్లా నిలుచున్నారు. బంటి ముసిలోడు మాత్రం నిశ్శబ్దంగా ఉండలేకపోయాడు.

''ఎందుకా ఏడుపు? ఇంకా ఉంది నీ ఏడుపు. దానికి నీకు రుణం తీరిపోయింది. బతుకంటే ఏటనుకున్నావే? నాటకమేనే..మన పాత్ర మనం వొప్పించచక తప్పదు. ఆవుని తోలికెళ్ళిపోయి, మేడ మీద కట్టేయండి. ఇలాగ అప్పులిచ్చి ఎన్ని సిగుర్లు సిక్కుతున్నారో!'' ఆవుని లాక్కుపోతున్న వారపు వడ్డీ ఆదిరెడ్డిని చూస్తూ..

''అప్పుల ఊబిలో మునిగిపోతే, మన దేశాన్ని వరల్డ్ బ్యాంకు వాడు గూడా ఇలాగే ఈడ్చుకెళ్ళిపోతాడు గావాల!'' ఎవరో కుర్రాడు కామెంట్ చేశాడు.

''ఈ టీ కొట్టుతో పీకులాట పడలేవు. పోటీకి నిలబడలేవు. అందరూ అరువు పెట్టినోళ్ళేగానీ.. తీర్చినోళ్ళు ఒక్కరూ లేరు. కాలూ సెయ్యి ఆడినంత వరకు మనకీ కష్టం తప్పదు. కష్టాలు ఏటి కెరటాల్లాంటివి. ఒకటి పోతే ఒకటి వస్తానే ఉంటాయి. దానికి తగినట్టే ఒక పని పోతే మరొక పని చేసుకుపోవటమే. పోన్లే.. ఆవు బెడద నీకు లేదు. అదో.. ఇల్లాకాల ఏసినావు గదా పాదులు. నాలుగు బీర గింజలు అమ్ముకుంటే నీ కడుపుకు సిరి. ఎందుకలా బెంగపడిపోతావు. మేం లేమ'' అని ధైర్యం చెప్పి రెక్కపట్టి మెల్లగా లేవనెత్తాడు ముసిలోడు.

టీ కొట్టు ముందు పాకుతున్న అనప పాదు కొనలు సాగుతూ..చూరు నుంచి..పచ్చగా చిగురులతో పలకరించాయి. కొత్త ఆశతో ముసిల్ది కర్ర ఊత పట్టుకుని మెల్లిగా లేచింది.

★

## రచయిత పరిచయం



స్వస్థలం: విజయనగరం జిల్లా గరుగుబిల్లి మండలంలోని చినగుడబ. ఉపాధ్యాయ వృత్తి. కథలు, కవిత్వం రాయడం ప్రవృత్తులు. గంటేడ గౌరునాయుడు, అట్టాడ అప్పలనాయుడు, కాళీపట్నం రామారావుల స్ఫూర్తితో కథా రచనలు చేస్తున్నాను. 'కథానిలయం' నన్ను ముందుకు నడిపిస్తోంది. నాగావళి కథలు, వంశధార కథలు, జంఝావతి కథలు, మన పత్రిక, బడికతలు, మాటు, తెలుగు విశ్వవిద్యాలయం వారి 'తెలుగు కథ' సంకలనాల్లో నా కథలు చోటుచేసుకున్నాయి. మట్టి కల, మేకలు, కొక్కొరోకో, రేపటి ఉదయం కథలు నగదు బహుమతులు అందుకున్నాయి. నాకథను బహుమతికి ఎంపికచేసిన నవ్య వీక్లి-సి.పి.బ్రౌన్ అకాడమీ వారికి ధన్యవాదాలు.

-చింతా అప్పలనాయుడు